## రేపు కొండాకల్‌కు సిఎం రాక

### -రూ.800 కోట్లతో నిర్మించిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**శంకర్‌పల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** కొండాకల్‌లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తున్నట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం వస్తున్నట్లు సమాచారం. 2018లో కొండాకల్ గ్రామంలోని సర్వే నెంబర్ 310లోని 100 ఎకరాల్లో రూ.800 కోట్లతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని స్థాపించిన సంగతి తెలిసిందే. అలాగే సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరులో నిర్మించతలపెట్టిన అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం రామచంద్రాపురం మండలం వెలిమల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూంఇండ్లును కూడా ప్రారంభించిన అనంతరం కొండాకల్‌కు రానున్నారని తెలుస్తోంది. సిఎం రాకతో పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు అలర్ట్ అయ్యారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## కెసిఆర్ వరాలజల్లుకు క్షీరాభిషేకాలు



మహేశ్వరం జూన్20 (ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహేశ్వరం నియోజకర్గానికి భారీగా వరాలు ప్రకటించడంతో మహేశ్వరం బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మంగళవారం ఉదయం మహేశ్వరం నియోజకర్గం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని తుమ్మలూర్ గ్రామ పంచాయతీలో శ్రీశైలం ప్రధాన రహదారి పక్కన గల అటవి ప్రాంతంలో మొక్కలు నాటిన విషయంఅందరికి తెల్సిందే.ఈ సంధర్భంగాఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించారు.మహేశ్వరం నియోజకర్గం లోని 65 గ్రామ పంచాయతీలు, రెండు మున్సిపాల్టీలు, రెండు కార్పోరేషన్లకు 165 కోట్ల రూపాయాలను మంజూరు చేయడం, స్థానికంగా నియోజకవర్గంలో మెడికల్ కాళశాల, నగరం నుంచి మహేశ్వరం, కందుకూర్ వరకు మెట్రో రైలు వేస్తామని ప్రకటించడంతో స్థానికంగా ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి పిలుపు మెరకు మహేశ్వరంలో ఆయన చిత్ర పటానికి మంగళవారం పాలాబిషేకంచేసి ముఖ్యమంత్రి ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం చాల సంతోషకరమని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిదులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు దుడ్డు క్రిష్ణ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోత్‌రాజునాయక్, కూన యాదయ్య, గ్రామ మాజీ సర్పంచ్ ఎస్ ఆనంద ము.బిఆర్ఎస్ నాయకులు ఎం నవీన్, మండల పార్టీ వర్కింగ్ ప్రజిడెంట్ వర్కల యాదగిరిగౌడ్,కరోళ్ల చంద్రయ్యముదిరాజ్, ఎం నవీన్ డి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరక్టర్ రవినాయక్,ఎస్ సంజీవ, పేల కుమార్,దిద్దెల అశోక్,అంగోత్ గోపాల్‌నాయక్,మిద్దింటి యాదయ్య, ఎం సురేస్, జంగయ్య, కె రాములు, యాదయ్య తదితరులు పాల్గోన్నారు.

## మహేశ్వరంలో ఎన్నికల కోసం కెసిఆర్ హామీలు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్ జూన్ 22 (ప్రభాతవార్త)** తెలంగాణ వ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చిన తర్వాతా మహేశ్వరం ప్రజలకు వాగ్దానాలు చేసిఉంటే బాగుండేదని రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ఎద్దేవ చేశారు. రాష్ట్ర ముఖ్యకెసిఆర్ ప్రజలను సమయానుకూలంగా మోసం చేయడం పరిపాటుగా మారిందన్నారు. మహేశ్వరం నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన ప్రత్యేకమైన పనులు ఏంటో ప్రజలకు సవివరంగా చెప్పి ఉంటే బాగుండేదని చల్లా ప్రశ్నించారు.ఎన్నికల స్టంట్‌ను దృష్టిలో ఉంచుకొనే ఈ వరాలు ప్రకటించారని ఆయన పేర్కోన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హాయంలో జరిగిన అభివృద్ధి పనులు తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ చేశారని చల్లా విమర్శలు చేశారు. ఈ ప్రాంతంలో కాంగ్రేస్ పార్టీ ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్‌రోడ్డు,తదితదర భారీ ప్రాజెక్టులు తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదే నని ఆయన గుర్తుచేశారు.కెసిఆర్ తమ స్వంత ప్రాంతాలై వైపు ప్రజారంజకమైన ప్రాజెక్టులు తీసుక పోతు మహేశ్వరం ప్రాంతంలో విషతూల్యమైన పార్మవంటి ప్రాజెక్టులు తీసుకవస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎల్‌బినగర్ ప్రాంతంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సీరిస్‌వంటి ప్రాజెక్టును తరలించలేని ఈ ప్రభుత్వం మహేశ్వరం ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని చల్లా నర్సింహ్మారెడ్డి పేర్కోన్నారు.నగరానికి అతి దగ్గరలో ఉన్న మహేశ్వరం ప్రాంతము అభివృద్ధి పూర్తిగా వెనకబడిందని, మహేశ్వరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల గ్రామాలు పట్టణాలలోని రియల్ ఎస్టేట్ ద్వారా కోట్లాది రూపాయాల అదాయం ప్రభుత్వానికి వస్తున్న అందులో సగం కూడా మహేశ్వరం నియోజకవర్గంలో ఖర్చు చేయడం లేదని ఆయన విమర్శించారు.మహేశ్వరం నియోజకవర్గంలో వేసిన శిలపలకాల పనులు ఇంత వరకు పూర్తి చేయడంలేదన్నారు.స్థానికంగా మంత్రి సబితాఇంద్రారెడ్డికి ప్రజావ్యతిరేకత కారణంగా ఒటమి పాలవుతారనే ఉద్దేశంతోనే మూడు మాసాలముందు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి మహా గొప్పది

- కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
- చదువుల తల్లి సరస్వతి నిలయంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
- కలెక్టరేట్‌లో జరిగిన టిఎల్ఎం మేళా..ప్రదర్శనలు
- ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవ ఉత్సవాలు



టిఎల్ఎం మేళాను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఇఒ విజయకుమారి, ప్రజాప్రతినిధులు, తదితరులు



విద్యాదినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 20, ప్రభాతవార్త

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి మహా గొప్పదని, మేడ్చల్ జిల్లా విద్యాసంస్థలతో సరస్వతి నిలయంగా మారిందని, విద్యా ప్రగతిలో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగ జరిగాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. జిల్లాలోని సుమారు 75 ప్రభుత్వ పాఠశాలల నుంచి టిఎల్ఎం మేళా నిర్వహించి ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సరళంగ, సులభంగ విద్యా బోధన అందేలా టీచింగ్ లర్నింగ్ మెటీరియల్‌తో మంచి ఫలితాలు రాణిస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళాను ప్రారంభించి ప్రదర్శనను తిలకించారు. ఆ తరువాత జ్యోతి ప్రజ్వలన చేసి విద్యాదినోత్సవ వేడుకలను మంత్రి ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా డిఇఒ ఐ.విజయకుమారి ఆధ్వర్యంలో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగ అంగరంగ వైభవంగ జరిగాయి. ఈ సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను 21రోజుల పాటు ఘనంగ నిర్వహించుకోవటం జరుగుతుందన్నారు. తెలంగాన వచ్చాకనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి జరగటంతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించటం జరిగిందన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ బోధనను కూడ అమలులోకి తీసుకవచ్చిందన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం 7,300కోట్ల రూపాయలతో పాఠశాలలను అభివృద్ధిలోకి దశలవారీగ తీసుకవస్తుందన్నారు. భోదనను డిజిటల్ ద్వారా అందించానికి తీసుకవచ్చినట్లు తెలిపారు. పాఠశాలలను ఆదర్శంగ ఉండటానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలంగాణలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు దేశంలో ఎక్కడ లేని విధంగ ఎక్కువగా వేతనాలు ఉన్నట్లు, విద్యాభివృద్ధిలోనూ మంచి ప్రగతిని సాధిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశ,విదేశాల్లోనూ ఉపాధ్యాయుల పిల్లలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. పేద విద్యార్థులకు చదువు నేర్పించటానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని,మంచి ఫలితాలు వస్తున్నట్లు, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రాణించటంతో పాటు పిల్లల నమోదు కూడ ఘననీయంగా పెరిగిందని అన్నారు. జిల్లాలో విద్యా అభివృద్ధికి, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా డిఇఒ విజయకుమారి విశేష కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. కరోనా సమయంలోనూ ఆన్‌లైన్ తరగతులు, డిజిటల్ తరగతులను నిర్వహించటం అభినందనీయమని అన్నారు. దేశంలోనే విద్యా సంస్థలు ఉండి విద్యావేత్తల్లో తెలంగాణ బిడ్డగా తాను టాప్ టెన్‌లో ఉన్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించటానికి ప్రభుత్వం క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. హెచ్‌ఏఎల్ కంపెనీ వారు జిల్లాలో 25కోట్ల రూపాయలతో ఐటిఐలను, కళాశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, వీటిలో ఘట్‌కేసర్‌లో 7కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టటానికి దత్తత తీసుకున్నట్లు మంత్రి వారిని అభినందించి సన్మానించి సత్కరించారు. డిఇఒ ఐ.విజయకుమారి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో రవీంద్రభారతిలో జరిగిన విద్యా దినోత్సవ వేడుకల్లో టిఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు పాల్గొనటం సంతోషంగ ఉందన్నారు. జిల్లాలో బడిలో నమోదు సంఖ్య ఘననీయంగా పెరిగిందన్నారు. టెన్త్ ఫలితాలు కూడ 61శాతం నుంచి 91శాతం వరకు చేరిందని ఆమె తెలిపారు. ఆ తరువాత ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి సన్మానించారు. టిఎల్ఎం మేళాలో ఉత్తమంగ ఎంపికైన వారికి, ఉత్తమ విద్యార్థులను, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంపికైన వారికి పలువురికి మెమోంటోలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఇఒ విజయకుమారి, జడ్పీవైస్‌చైర్మన్ బి.వెంకటేశ, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసిలు ఎం.అనితలాలయ్య, శైలజరెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు కొండల్‌రెడ్డి, ప్రణీత, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి ఇందిర, మండల నాయకులు వి.సుదర్శన్, ఎండి అఫ్జల్‌ఖాన్, వి.నర్సింహ్మారెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృధా అవుతున్న మిషన్ భగీరథ నీరు

- తిమ్మాజీపల్లితాండలో సిబ్బంది నిర్లక్ష్యం
- గ్రామీణ స్థాయిలో పట్టించుకోని అధికారులు

షాద్‌నగర్, జూన్ 20, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీరు నేడు ఇంటింటికి అందుతున్న కొన్ని చోట్ల మాత్రం పూర్తిగా వృధా అవుతుంది. రెండు రోజుల క్రితమే దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండు రోజుల క్రితం నిర్వహించిన మంచి నీళ్ల పండగ సందర్భంగా సహితం అధికారులు నీటిని వృధా చేయొద్దని పదే పదే చెప్పిన కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వీడటం లేదు. ఫరూఖ్‌నగర్ మండలం కడియాల కుంటతండా పరిధిలోని తిమ్మాజీపల్లితండాలో మంగళవారం 10000 లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ పూర్తిగా నిండిపోయి నీరు వృధాగా పోతున్నాయి. గంటల తరబడి నీరు ఇలా పోతుంటే సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ట్యాంకులోకి నీరు నింపే సమయంలో ఎప్పటికప్పుడు పర్యావేక్షించాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో ఉపయోగపడాల్సిన నీరు వృదా అవుతుంది. గ్రామీణ స్థాయిలోని సిబ్బందిని పర్యావేక్షించాల్సిన అధికారులు అడపదపడగా పర్యాక్షించడం వల్ల వీరికి అడ్డు అదుపు లేకుండా పోయింది. మరి ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అధికారులకే తేలియాలి. ఈ విషయమై వార్త ప్రతినిధి గ్రామ పంచాయతీ సర్పంచును వివరణ కొరగా నిన్న ఓవర్ హెడ్ ట్యాంను కడిగించడం జరిగిందని, అనంతరం నీరు నింపమని సిబ్బందికి సూచించామన్నారు. నీరు వృదాగా పోకుండా చూసుకుంటామని, సిబ్బందిని వెంటనే పంపించి నీటిని నిలిపివేస్తామని వివరణ ఇచ్చారు.



తిమ్మాజీపల్లి తండాలో వృదాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

## ఆవులను తరలిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

బక్రీదు సందర్భంగా ఆవులను తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కోడిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు,పశుసంవర్ధక శాఖ అధికారులతో బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపైన సమన్వయ సమావేవం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ...బక్రీద్ సందర్భంగా ఎట్టి పరిస్థితులలోను ఆవులను,చిన్న వయస్సు కల్గిన దూడలను రవాణా చేయరాదని ఆవులు,లేద లేగ దూడలు కాకుండా ఇతర పశువులకు రవాణా చేయు సమయంలో పశువులను సంబంధించిన ఫీట్ ఫర్ శ్లాకర్ పత్రాలు మరియు పశువులను తరలిస్తున్న వాహనాల యొక్క సంబంధిత పత్రాలు మరియు పశువులను తరలిస్తున్న వాహనాల యొక్క సంబంధిత పత్రాలు తప్పనిసరిగా పెట్టుకోవాలని వాహనంలో ప్రతి పశువుకు మరియు పశువుకు తప్పని సరిగా పెట్టుకోవాలని,వాహనంలో ప్రతి పశువుకు మరియు పశువుకు దూరం 2 స్క్వేర్ మీటర్‌లు ఉండాలని,వాహనాలలో పశువులను గుంపులు గుంపులుగా తరలించారాదని ఒకవేళ ఎవరైనా రైతులు కానీ,పశువుల వ్యాపారులు కానీ పశువుల క్రయ విక్రయాలలో భాగంగా వారు ఖచ్చితంగా గ్రామపంచాయతీ ,మున్సిపాలిటీ అధికారుల చేత ధృవీకరించిన రశీదులను ఖచ్చితంగా కల్గి ఉండాలని సూచించారు. ఒకవేళ సరైన ధృవీకరణ పత్రాలు లేనిచో అక్రమ రవాణాగా పరిగణించి వాటిని గోశాలలకు తరలించడం జరుగుతుందని అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసు,పశుసంవర్ధక ,ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పశువుల అక్రమం రవాణాపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.పై నియమాలు ఏవి పాటించక పోయిన సంబంధిత వ్యక్తులపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో అంతర్ రాష్ట్ర,అంతర్ జిల్లా ,స్థానిక చెక్ పోస్టులు మొత్తం కలిపి 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అక్రమ రవాణా చేస్తున్నట్టు ఎవరికైనా సమాచారం తెలిసినట్లైతే పోలీలకు సమాధానం అందించాలని అనాదికారంగా ఎవ్వరూ కూడా పశువులు కల్గిన వాహనాలను అడ్డగించవద్దు,అలా చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతందని జిల్లా ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు,డిటిసి అదనపు మురళీధర్,జిల్లా వెటర్నరీ అధికారి అనిల్ కుమార్,జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాని,వికారాబాద్ ,పరిగి, తాండూర్,సబ్ డివిజన్ అధికారులు ఇన్స్‌పెక్టర్‌లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు ,ఎస్ఐలు,పశుసంవర్ధక శాఖ అధికారులు,సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.




## జాతీయ రహదారి పనుల్లో అక్రమాలు

- నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల విస్తరణ
- రహదారి పనులను పరిశీలించిన బిజెపి నేతలు

తాండూరు, జూన్ 20, ప్రభాతవార్త :

జాతీయ రహదారి పనులలో అక్రమాలు చోటుచేసుకున్నాయని బిజెపి నేతలు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు విస్తరణ చేపడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళికృష్ణగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంతారం లలిత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ తదితరులు తాండూరు నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. మహబూబ్‌నగర్ నుండి కోడంగల్, తాండూరు మీదుగా కర్ణాటక రాష్ట్రం చించోళి వరకు రూ.632కోట్లతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారి పనులలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల విస్తరణ చేపట్టారని తెలిపారు. పాత డివైడర్లపైనే కొత్త డివైడర్‌లను ఏర్పాటు చేశారని అన్నారు. కాంట్రాక్టర్‌ల తప్పిదం, అధికారుల నిర్లక్ష్యంతో కొనసాగుతున్న అక్రమాలను నేషనల్ హైవే అథ్యారిటీ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. అంతేకాకుండా ఈనెల 22న తాండూరుకు వస్తున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జ్యోషి దృష్టికి తీసుకువెళ్లి నిబంధనల ప్రకారం రోడ్లవిస్తరణ చేపట్టేలా కృషి చేస్తామని అన్నారు.



రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న బిజెపి నేతలు

## సిసిఎల్ఎ కమిషనర్,ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్‌ను కలిసిన టిజిఓఎస్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 20, ప్రభాతవార్త

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్(సర్వే అండ్ ల్యాండ్) యూనియన్ నాయకులు సిసిఎల్ఎ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్‌ను కమిషనర్ ఆఫ్ సర్వే (ఎఫ్ఎసి) బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగ ఆయనను టిజిఓస్ నాయకులు మర్యాదపూర్వకంగ కలిశారు. గత కొన్నేళ్ల నుంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలను నవీన్‌మిట్టల్‌కు వివరించారు. సుధీర్ఘకాలంగ పెండింగ్‌లో ఉన్న బదిలీలు, ప్రమోషన్లు, డిపార్ట్‌మెంట్ రీ ఆర్గనైజేషన్,అప్ గ్రేడేషన్ ఆఫ్ ఐఓఎస్ పోస్టుటు ఏడి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకరావటం జరిగిందన్నారు. వీటికి ఆయన సానుకులంగ స్పందించినట్లు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను నవీన్‌మిట్టల్ ఆదేశించినట్లు తెలిపారు. గతంలో సిఎస్‌గ ఉన్న సోమేశ్‌కుమార్‌కు యూనియన్ నాయకులు ఇచ్చిన వినతిపత్రంపై ఆయన స్పందించినట్లు తెలిపారు. ఉద్యోగుల పట్ల సిసిఎల్‌ఎ కమిషనర్ నవీన్‌మిట్టల్ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగ స్పందించినందుకు టిజిఓస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నరహరిరావు, జనరల్ సెక్రటరీ ఎం.రాంచందర్, ట్రెజరర్ వి.శ్రీరామ్, కేశవులు, మన్నెంకొండ. వి.రాము, సచిన్ తివారి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కీసర, జూన్ 20, ప్రభాతవార్త

కీసర మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. మంగళవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆహ్మాద్‌గూడలో టాటా ఎసి ఆటో ద్విచక్రవాహనంను ఢీ కొనటంతో వ్యక్తి మృతిచెందారు. పోలీసుల కథనం ప్రకారం కుశాయిగూడలోని చక్రిపురం కాలనీలో నివాసం ఉంటున్న బట్నా లక్ష్మణమూర్తి (46) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. మంగళవారం పని నిమిత్తం శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. అయితే అహ్మద్‌గూడలో రౌండ్ బిల్డింగ్ వద్దకు ద్విచక్రవాహనం పై చేరుకోగానే వెనకాల నుంచి వచ్చిన టాటా ఎసి ఆటో ఢీకొన్నట్లు, దీంతో తలపై నుంచి ఆటో చక్రాలు వెళ్లటంతో అతను అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బిసి బంధు..ప్రజలకు ఇబ్బందా!

-కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం పడిగాపులు

**మొయినాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం బిసి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామంటూ కులవృత్తులకు బిసి బంధు కింద రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. దీంతో మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున క్యూ కట్టారు. దరఖాస్తులు తీసుకునేందుకు సిబ్బంది ఎక్కువ సమయం తీసుకోవడం వల్ల ప్రజలు పడిగాపులు పడాల్సి వస్తోంది. కంప్యూటర్ సర్వర్లు పని చేయకపోవడం వల్ల మరింత ఇబ్బంది ఏర్పడింది. దీనికి తోడు దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు సిబ్బంది వెళ్లడంతో ప్రజా సమస్యలు గాలికొదిలేశారు. ఈ సమస్యలన్నీ సాధారణ ప్రజలకు తెలియక కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వరని అధికారులను నిలదీస్తున్నారు. సర్వర్లు సరిగా పని చేయడం లేదని చెప్పినా వినే పరిస్థితి లేదు. బిసి బంధు పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో మీ సేవ, తహసీల్దార్ కార్యాలయాల దగ్గర పెద్ద ఎత్తున ప్రజలు గుమిగూడారు. ఈ పథకం మా సంక్షేమానికి పెట్టిందా లేక మమ్మల్ని ఇబ్బంది పెట్టేందుకు పెట్టిందా అంటూ ప్రశ్నిస్తున్నారు. కుల వృత్తులపై ఆధారపడి జీవించే తాము ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఖాళీ సమయం కావాలని, అందుకు ఇంకా గడువు ఇవ్వాలని, ధృవీకరణ పత్రాలు అందేందుకు ఇంకా సమయం తీసుకుంటున్నారని వాపోతున్నారు. చిన్న పిల్లలను ఎత్తుకుని ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సి వచ్చిందని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిసి బంధు ఏమో గానీ అది వచ్చేలోపు తమ బతుకులు ఆగమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిసి బంధు పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఇంకా గడువు పెంచాలని కోరుతున్నారు.



బిసి బంధు పథకానికి అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం జనం పడిగాపులు

## పాఠశాలలో పుస్తకాలు అమ్మడం విద్యా హక్కు చట్టానికి విరుద్ధం

-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్

ఇబ్రహీంపట్నం జూన్20,ప్రభాతవార్త :

పాఠశాలలో పుస్తకాలు అమ్మడం విద్యా హక్కు చట్టానికి విరుద్ధమని అన్నారు.విద్యను వ్యాపారం చేస్తు పుస్తకాలతో దందాలు చేస్తున్నాయని ఆరోపించారు.విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాలలో పుస్తకాల దందాను ఆపాలని ఆదేవిదంగా ఆధిక ఫీజులు వసులు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని హెచ్‌ఆర్డి పాఠశాలలోపల అమ్ముతున్న పుస్తకాలను పాఠశాల బైటికి తెచ్చి నిరసన వ్యక్తం చేశారు.నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులను ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు స్టేషన్‌కు తరలించారు.నిరసన తెలుపుతున్న వారిలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుకార్యదర్శులు ఏర్పుట తరంగ్,మద్దెల శ్రీకాంత్, నాయకులు లక్ష్మణ్,వర్షిత్,విక్రమ్,రాకేష్,మహేష్ తదితరులున్నారు.



ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని హెచ్‌ఆర్డి పాఠశాల ముందు పుస్తకాలతో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



పోచారం ప్రభుత్వ పాఠశాలలో విద్యాదినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి



నాగారం పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్



శామీర్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పాల్గొన్న గ్రామ సర్పంచు వి.బాలమణి, పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు



.శామీర్‌పేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన విద్యాదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,పాల్గొన్న కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్,ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు

# ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

### పోచారం మున్సిపల్‌లో...

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్‌లోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులు, బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల గదిలో లైబ్రరీని చైర్మన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా ప్రభుత్వం బలోపేతం చేస్తుందని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు కావాల్సిన వసతులు కల్పించిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు రాజశేఖర్, బద్దం మమత, నల్లవెల్లి లక్ష్మి, సామల శ్రీలత, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### మేడ్చల్ మండలంలో

**మేడ్చల్ జూన్20,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో జరిగిన విద్యాదినోత్సవ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని జాతియ జెండా ఆవిష్కరించారు.అదే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌లును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చేపటడుతున్న పథకాలను వివరించారు.అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్,నోట్ పుస్తకలు, పాఠ్యపుస్తకాలు,అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ ప్రభాకర్,కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కీసర మండలంలో..

**కీసర,జూన్20,ప్రభాతవార్తః** విద్యార్దులు ఉన్నత చదువులు చదవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాగారం జడ్పిహెచ్ఎస్ హై స్కూల్‌లో విద్యా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2022=23 సంవత్సరంలో 10వ తరగతి విద్యార్దులు అత్యదిక మార్కులు సాధించిన విద్యార్దులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.విద్యార్దులకు యూనిఫాంలు, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం కూడా పదవతరగతి విద్యార్దులు అందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్,సుర్వి శ్రీనివాస్‌గౌడ్,సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ ప్రశాంత్,జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రెమరీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రమీల,వెంకటేషం,జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్ నిర్మల పాల్గొన్నారు.

### దమ్మాయిగూడలో :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో విద్యా దినోత్సవంలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ ఆద్వర్యంలో పతాక ఆవిష్కరణ జరిగింది.అనంతరం విద్యార్దులకు పుస్తకాలు,యూనిఫాంలను అందజేయడం జరిగింది. విద్యార్దులకు మెరుగైన విద్య కోసం 12 లక్షల రూపాలయ వ్యయంతో మూడు కొత్త డిజిటల్ క్లాస్‌రూంలను చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు గురువెల్లి వెంకటరమణ,రామారం శ్రీహరిగౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్,మహమ్మద్ కాజామియా పాల్గొన్నారు.

### శామీర్‌పేటలో మండలంలో..

**శామీర్‌పేట, జూన్ 20, ప్రభాతవార్త :** శామీర్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగ పుస్తకాలను,బుక్స్‌ను శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, గ్రామ సర్పంచు వి.బాలమణిలు పాల్గొని పంపిణీ చేశారు. పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం శామీర్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. అదే విధంగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. డిజిటల్ తరగతులను ప్రారంభించారు. విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, సర్పంచు వి.బాలమణి, తహసీల్దార్ సత్యనారాయణ, ఎఇ పాశంపాయి, తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగ శామీర్‌పేటలోని మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల ర్యాలీని శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పాల్గొని ప్రారంభించారు. మంగళవారం ఉదయం శామీర్‌పేటలోని గురుకుల పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారితో కలిసి ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఆ తరువాత విద్యార్థులు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తుందని, నాణ్యత గల విద్యను అందించటానికి గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు.

### మైనార్టీ గురుకుల పాఠశాలలో .

మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమంను ఘనంగ నిర్వహించారు. మంగళవారం శామీర్‌పేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగ నిర్వహించారు. శామీర్‌పేట జడ్పీటిసి ఎం.అనితలాలయ్య పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో ఆమెతో పాటు కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య మాట్లాడుతూ విద్యారంగానికి సిఎం కెసిఆర్ పెద్ద పీఠ వేశారని, కెజి టు పిజి వరకు ఉచిత విద్యను అందించటానికి కృషి చేస్తు పేదలకు ఉన్నత విద్యను అందించటానికి గురుకుల పాఠశాలలను ప్రారంభించారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల చదువు, ప్రగతి, వసతి పలు సౌకర్యాల కల్పన ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ, కోఆర్డినేటర్ ఉమ, బాలాంజిని, సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో..

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పనా శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో మంగళవారం ఆయన విద్యాదినోత్సవంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జడ్పీనిధులతో ఏర్పాటు చేసిన పౌరగ్రంధాలయం (రీడింగ్‌గది)ని ఆయన మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. మండలంలోనే మొదటగా చౌదరిగూడ ఫైలట్ ప్రాజెక్టు కింద ఇక్కడ పౌర పఠనకేంద్రాన్ని అందుబాటులోకి తేగా మంత్రి పరిశీలించి ప్రజాప్రతినిధులతో సమావేశమై నిర్వహణపై చర్చించారు. అంతకుముందు మంత్రి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సర్కారు బడుల్లో విద్యార్థులకు పుస్తకాలు, డ్రెస్సులు అందిస్తున్నామని, పౌష్టికాహారం కూడా అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్స్‌ను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ ఆధ్వర్యంలో రూ.16.50 లక్షలు వెచ్చించి రాములుగౌడ్ తల్లిదండ్రులు స్వర్గీయ బైరు సత్తెమ్మ, బిక్షపతిగౌడ్‌ల స్మారకార్థం ఏర్పాటు చేసిన వైకుంఠరథం వాహనాన్ని మంత్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాదినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులతో కలిసి విద్యార్థులు, టీచర్లు గ్రామంలో ర్యాలీ జరిపారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేశారు. విద్యార్థులు వివిధ వేశధారణలతో చేసిన బోనాల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈకార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ సరిత, ఎంపిడిఓ వై.అరుణ, ఎంపిఓ నందకిషోర్, సర్పంచులు బైరు రమాదేవి, ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, బొడ్డు వినోద, మండల రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, ఉపసర్పంచులు కుర్ర మహేందర్‌గౌడ్, కందుల రాజు, ఎలసాని అయిలయ్యయాదవ్, ఏఇలు వెంకట్‌రెడ్డి, జగపతి, గ్రామ కార్యదర్శి గౌతమి, మాజీ సర్పంచులు బైరు రాములుగౌడ్, కొమ్మిడి సత్యనారాయణరెడ్డి, పెద్దొళ్ల రమేశ్, గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు మంచాల సుధాకర్, బండ్లగూడెం వాణీగౌడ్, మంద స్వామిదాస్, బైరు లక్ష్మణ్‌గౌడ్, పాలడుగు అరుంధతి, బొడిగె శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ వెంకటేశ్, మండల మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, నాయకులు చింతపంటి లింగంయాదవ్, బొడ్డు నాగార్జున్, పాలడుగు సందీప్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బైరు విఘ్నేష్‌గౌడ్, వినోద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పచ్చదనం పెంపొదించాలి

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** హరితహారంలో ప్రజలు భాగస్వాములై మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ వేమనానగర్‌లోని రోడ్డుకు ఇరువైపులా వారు మొక్కలు నాటి నీరు పోశారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన్ మహిళా కళాశాల విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. చైర్‌పర్సన్ పావనియాదవ్ మాట్లాడుతూ ఈనెల 3వ వారం నుంచి 9వ విడత హరితహారం కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో రోడ్ల వెంట, పార్కులలో, పాఠశాల, భవనాల ఆవరణలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తునా న్నమని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బర్ల శశికళ, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, ఏఈ నరేశ్‌కుమార్, స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, పర్యావరణ ఇంజనీర్ గణేశ్, సన్నీ, రాజేశ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాకేశ్, మారుతీ, ఆర్‌పీలు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్‌సీనగర్‌లో బీటీ రోడ్డు నాణ్యత పరిశీలన

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** రోడ్డు నిర్మాణం నాణ్యతతో చేస్తేనే బిల్లులు చెల్లిస్తామని జడ్పీ డీఈఈ సుధాకర్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో జడ్పీ ఇంజనీరింగ్ అధికారులు బీటీ రోడ్డు నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్-అంకుశాపూర్ మధ్య ఎంఆర్ఆర్ నిధులు రూ.60 లక్షలతో బీటీ రోడ్డు వేస్తున్నారు. కాగా సెప్టిక్‌ట్యాంకు వద్ద వేసిన బీటీరోడ్డు నాణ్యతపై విమర్శలు రావడంతో జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చం ద్రారెడ్డి ఆదేశాల మేరకు జడ్పీ డీఈఈ సుధాకర్, ఏఈ జగపతిలు నాణ్యతను తనిఖీ చేశారు. బీటీ రోడ్డు పూర్తి నాణ్యతతో వేసేలా చర్యలు తీసుకుంటు న్నామని నాణ్యత లోపిస్తే క్వాలిటీ కంట్రోల్ ద్వారా కోర్ కంటింగ్ పరీక్షలు చేసా_మని బిల్లులు ఇవ్వబోమని వారు స్పష్టం చేశారు. నాణ్యతపై కాంట్రాక్టర్ పూర్తి జాగ్రత్త వహించి పనులు చేపట్టాలని డీఈఈ ఆదేశించారు. అంకుశా పూర్ మాజీ సర్పంచ్ కొమ్మిడి సత్యనారాయణరెడ్డి, సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు చింతకింది వేణుగోపాల్, బొక్క సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశాం: మంత్రి మల్లారెడ్డి



కాచవాని సింగారంలో జరిగిన విద్యాదినోత్సవంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉత్తమవిద్యను అభ్యసించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళ వారం నిర్వహించిన విద్యాదినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ పేద విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వసతులు కల్పిస్తుందని అన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి కావాల్సిన పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి ఎన్నో వసతులు కల్పిస్తుందని అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ కర్రె జంగమ్మ, సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ గీత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలి



గోధుమకుంట గ్రామంలో గ్రంధాలయంను ప్రారంభిస్తున్న జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర,జూన్20,ప్రభాతవార్తః**

విద్యార్దులు గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలని జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం గోదుమకుంట గ్రామంలో గ్రంధాలయంను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్దుల బాగా చదువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు.విద్యార్దులు గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు.పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,చీర శేఖర్ కురుమ,చీర రజిత శ్రీ మహేష్,తాందూరి సంధ్య దశరథగౌడ్,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివయాదవ్ పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడుతూ విద్యార్థులు చదవాలి

**కీసర,జూన్20,ప్రభాతవార్తః** హిందూ ధర్మాన్ని కాపాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్దులు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం నాగారం ఆద్వర్యంలో ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ మాధవనంద సరస్వతి విచ్చేసి పుస్తకాలకు సరస్వతి అమ్మ వారికి స్వామిజీ ప్రత్యేక నిర్వహించారు.చదువుతో పాటు ఆధ్యాత్మికంగా ఎదిగేందుకు తల్లిదండ్రులు అలవాటు చేయాలని స్వామిజీ తెలిపారు.పేద పిల్లలను ప్రోత్సహించేందుకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ ఆద్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.సనాసత్ ధర్మాన్ని కాపాడి దేశాభివృద్దిలో మన పూర్వీకులు ఎలా కృషి చేశారో విద్యార్దులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రభుత్వం దేవాలయాల అభివృద్దికి తోడ్పడాలని కోరారు.ప్రతి ఒక్కరూ బీదవారికి తమ వంతు సహయం చేసేందుకు దేవాలయ కమిటీని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పలువురు కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బిక్షపతి ముదిరాజు,ఏనుగుల వెంకటేశ్వర్లు,కూరపాటి నాగేశ్వర్‌రావు,రామిడి లలిత,బిజెపి రాష్ర్టనాయకులు కందాడి సత్తిరెడ్డి,కౌన్సిలర్ హరిబాబు,ప్రధాన అర్చకులు కాశీశర్మ,కెవిఎస్ హన్మంత్‌రావు,కోట సీతారామ శాస్త్రి,మంగమ్మ,మాజీ కమిటీ సభ్యులు పులకుర్తి నర్సింహ్మ,మాధివి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి: ఉదయశ్రీ

**యాచారం, జూన్ 20 ప్రభాతవార్త :** తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నందివనపర్తి గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సాధనకు ఎంతో మంది తమ ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ అన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులకు పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు రమావత్ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు కోసం మద్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ట్రస్టు సభ్యులు రవీందర్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సామ వాసవి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు, పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వీరన్నపేట నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 20,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. తమ పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, పిట్టల చెన్నయ్య, వెంకటేష్, రాములు, సలీం, జహింగీర్, నర్సింహులు, వెంకట్‌రాములు, సత్యయ్య, అబ్దుల్‌ఖాదీర్, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ శంకుతలరెడ్డిపై కేసు నమోదు చేయాలి



**మహేశ్వరం జూన్20(ప్రభాతవార్త)**

కులంపేరుతో దూషించిన పోరండ్ల గ్రామ సర్పంచ్ మచ్చ శంకుతలరెడ్డిని తక్షణమే అరెస్టుచేసి కేసు నమోదు చేయాలని గ్రామ ఉపసర్పంచ్ మల్లేశ్ మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుపతిరావుకు గ్రామస్తులతో కల్సి వినతి పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్స కార్యక్రమంలో జరిగిన గోడవలో తనను కులం పేరుతో దూషించడంతోపాటు గ్రామస్తుల ముందు అవహేలనుకు గురిచేశారని మల్లేశ్ అరోపించారు. స్థానిక గ్రామ సర్పంచ్ మచ్చ శంకుంతలరెడ్డి ఆమే భర్త మచ్చ మహేందర్‌రెడ్డిలు కల్సి గ్రామంలో దళితుల పట్ల మాట్లాడిన తీరు గురించి కలెక్టర్‌కు వివరించారు.గ్రామంలో ఇంత జరిగినప్పటికి గ్రామ సర్పంచ్‌పై ఆమే భర్తపై మహేశ్వరం పోలీసులు వ్యవహరిస్తున్న తీరు తమకు ఇబ్బందిగా మారిందన్నారు.తమపై ఇంతజరిగిన అదారాలు పోలీసులకు వివరించిన ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు.ఈ విషయంలో వెంటనే చర్యలు చేపట్టాలని అంతవరకు తమ పోరాటం యదావిదిగా కొనసాగుతుందని మల్లేశ్ ప్రకటించారు. కలెక్టర్‌ను కల్సిన వారిలో మండల సిపిఎం కార్యదర్శి అలువాల రవికుమార్,జగన్, కార్తీక్, రమేశ్, అశోక్,మహేందర్ పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా కె -పాప్ కాంటెస్ట్ నిర్వహణ

శామీర్‌పేట జూన్20,ప్రభాతవార్త : కొరియా ,భారతదేశాల మధ్య దౌత్య సంబంధాల 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకు ని కొరియన్ కల్చరల్ సెంటర్ ఇండియా (కెసిసిఐ) ఎల్జీ ఎలక్ట్రానిక్స్ సహకారంతో ఆల్ ఇండియా కె-పాప్ కాంటెస్ట్ 2023ను నిర్వహిస్తోంది.హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగిన ప్రాంతీయ రౌండులో 27 బృందాలు (15 నృత్యం,12 గాత్రం) ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాయి.ఆన్‌లైన్,రీజినల్,సెమీ ఫీనాలే ,గ్రాండ్ ఫినాలే,అనే తెలుగు రౌండ్లతో సుమారు ఆరు నెలల పాటు ఈ పోటీలు జరుగుతాయి.ఇది దేశంలో పోటీ ప్రారంభ మైనప్పటి నుంచి 2011 అతిపెద్ద భాగస్వామ్యం,ఆన్‌లైన్ ప్రిలిమినరీ నుంచి ఎంపికైన వారు 11 నగరాల్లో జరిగే రీజినల్ రౌండులో పాల్గొంటారు.

## బీఆర్ఎస్ పార్టీకి మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ రాజీనామా

**-ఆర్ఓబీ నిర్మాణంపై నిర్లక్ష్యం..డిగ్రీ కళాశాల కాలేదు**

**-హామీల విస్మరణతో పార్టీకి దూరం..టీడీలు విడుదల కాలేదు**

**-కులాల మధ్య చిచ్చుపెడుతున్న మంత్రి: అబ్బసాని**



ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో రాజీనామా పత్రాలను చూపుతున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, నాయకులు సత్తిరెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షులు మన్నె సత్తిరెడ్డిలు బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేశారు. రైల్వేవంతెన నిర్మాణం, దేవాదాయభూముల క్రమబద్ధీకరణల సమస్యలపై మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చి విస్మరించడాన్ని నిరసిస్తూ అధికారపార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వాలకు రాజీనామా చేశామని వంతెన భాధితులతో కార్యాచరణను సిద్ధం చేసుకుంటామని వారు తెలిపారు. ఈమేరకు ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్-జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్, నాయకులు మన్నె సత్తిరెడ్డిలు మాట్లాడుతూ రైల్వేవంతెన సమస్యపై నిరాహారదీక్ష చేయగా పరిష్కరిస్తామని మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చి 11 నెలలు గడుస్తుందని ఇప్పటికి వరకు వంతెన నిర్వాసితులతో సమావేశం కూడా ఏర్పాటు చేయలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిలు వచ్చి బాలాజీనగర్ భూములు, ఇండ్లను పరిశీలించి క్రమబద్ధీకరణ చేస్తామని వాగ్దానం చేసి ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గురుకుల్ విద్యాసంస్థకు ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్మాణాలను అసంపూర్తిగా వదిలివేశారని, ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా కాలేదన్నారు. బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ బలోపేతంపై చర్చించకుండా తుతూమంత్రంగా ముగించి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశారని, మంత్రి మల్లారెడ్డి కులాల మధ్య చిచ్చుపెట్టి పార్టీలో రెండు గ్రూపులను ప్రోత్సహిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. స్థానిక సమస్యలపై పలుసార్లు మంత్రి మల్లారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినప్పటికి ఒక్క సమస్య కూడా పరిష్కరించకుండా ఘట్‌కేసర్‌పై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. రైల్వేగేటు కారణంగా అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లే రోగులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతున్నారని ఇటీవల ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన సదానందం మృతిచెందారని, పిల్లర్ గుంతలో పడి జితేందర్ చనిపోయారని గేటుతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని పేర్కొన్నారు. 15 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే వంతెన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతోనే మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని మంత్రి తమ గోడును వినడం లేదని అధికారపార్టీలో ఉండి ప్రజలకు ఏలాంటి న్యాయం చేయలేకపోతున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలకు, గ్రామపంచాయతీలకు రావాల్సిన టీడీలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండటంతో అభివృద్ధికి ఆటంకం కల్గుతుందన్నారు. ప్రజలు చెల్లించిన ఇంటిపన్నులను సర్కార్ ఖజానాకు మళ్లించుకొని స్థానిక సంస్థలను మోసం చేస్తుందని, ప్రజా సమస్యలను పట్టించుకొని మంత్రి మల్లారెడ్డిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. రైల్వేవంతెన భాధితులతో చర్చిస్తామని, ఇబ్బందులు పడుతున్న ప్రజలు, తన అనుచరులతో సమావేశమై కార్యాచరణ సిద్ధం చేసుకుంటామని యాదగిరియాదవ్, సత్తిరెడ్డిలు తెలిపారు.

## మున్సిపల్‌లో చైర్‌పర్సన్ భర్త జంగయ్య పెత్తనం మానుకోవాలి

**-ప్రోటోకాల్ ఉల్లఘించి పనులు..చైర్‌పర్సన్ ఆరోపణలు అవాస్తవం**

**-యాదగిరి యాదవ్ పార్టీకి పని చేయలేదు**

**-మంత్రి చొరవతోనే రైల్వేవంతెన పనులు: బండారి**



శివారెడ్డిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, వైఎస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:**

మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్ తమపై తప్పుడు ఆరోపణలు చేశారని మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మున్సిపల్ వెస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, కొమ్మగోని రమాదేవి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావులతో కలిసి మాట్లాడారు. చైర్‌పర్సన్ భర్త జంగయ్య యాదవ్ మున్సిపల్ వ్యవహరాల్లో ప్రత్యేక్షంగా జోక్యం చేసుకొని కౌన్సిలర్లనుప ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు ఆరోపించారు. పట్టణ ప్రగతి దినోత్సవానికి తమ కార్యకర్తలు రాగా గొడవ చేయడానికి వచ్చారని జంగయ్యయాదవ్ రౌడీషీటర్‌ను వెంట పెట్టుకొని ఎస్‌ఐతో బెదిరింపులకు పాల్పడి కౌన్సిలర్ అంజనేయులు చొక్కా చింపివేశారని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో పాలకవర్గం సమిష్టిగా కృషి చేయడంతోనే రెండు సార్లు స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు వచ్చిందని, మూడో సారి రాకుండా అడ్డుకుంటున్నారని చైర్‌పర్సన్ ఆరోపించడం సరికాదన్నారు. కార్యకర్తలు జంగయ్యయాదవ్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తే తామే చేయించినట్లు తప్పుడు ఆరోపణలు చేశారని, రాజకీయాల్లో విలువలు కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. మాజీ సర్పంచ్ యాదగరియాదవ్ ఏరోజు కూడా బీఆర్ఎస్‌పార్టీలో పని చేయలేదని, సమావేశాలకు మంత్రి కార్యక్రమాలకు రాలేదని ఇప్పుడు మంత్రిని విమర్శిస్తూ రాజీనామా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఆయన సర్పంచ్‌గా ఉండి రైల్వేవంతెనను ఎందుకు పూర్తి చేయించలేదని 15 సంవత్సరాల ఆర్ఓబీ సమస్యను 4 సంవత్సరాలుగా జరుగడం లేదని మంత్రి నిర్లక్ష్యం అంటూ రాజీనామా చేశామని చెప్పడం సమజంసంగా లేదన్నారు. మంత్రి మల్లారెడ్డి చొరవతోనే నిలిపిపోయిన వంతెన పనులు తిరిగి చేపట్టారని బాధితులు కోర్టులో కేసు వేయడం, కాంట్రాక్టర్ ప్రభుత్వంపై కేసు వేయడం, కరోనా కారణాలతో వంతెన పూర్తి కాలేదన్నారు. దళిత కౌన్సిలర్లు ఉన్న వార్డులో అధిక నిధులు కేటాయించి పనులు చేస్తున్నారని, వైఎస్‌చైర్మన్ దళిత కౌన్సిలర్లపై ఏలాంటి వివక్ష చూపలేదన్నారు. చైర్‌పర్సన్ తనకు అనుకూలంగా ఉన్న కౌన్సిలర్లకు అధిక నిధులు ఇస్తూ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్‌లో ఇప్పటి వరకు రూ.25 కోట్లు కేటాయించగా రూ.13 కోట్లతో పనులు పూర్తి చేశామని, మంత్రితో పాటు తమను మహిళా కౌన్సిలర్ రమాదేవిని జంగయ్య అతని అనుచరులతో భూతుమాటలు తిట్టించారని సమావేశంలో వాయిస్ రికార్డ్‌ను వినిపించారు. భర్త పెత్తనంతో పరిపాలన అధ్వాన్నంగా మారుతుందని పాలకవర్గంలో విభేధాలు వచ్చి పంచాయతీలకు కారణమవుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈసమావేశంలో కౌన్సిలర్లు కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, బండారి వసంత, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ, ఎస్‌కె.శౌకత్‌మియా, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు వెంకటేశ్వరరావు, హరిశంకర్, మాధవరెడ్డి, విజయ్‌గౌడ్, అబ్దుల్‌అజీజ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్‌రాజు, సిరాజుద్దిన్, సుధాకర్, శరత్ పాల్గొన్నారు.

## దాహార్తి తీరుస్తున్న దయామయుడు

### -వాటర్ ఫిల్లర్ నిర్మాణ దాతను సన్మానించిన ఎమ్మెల్యే




నందిగామ పాఠశాలలో దాతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్

**నందిగామ జూన్20,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛమైన శుద్ధ జలాన్ని అందిస్తున్న ప్రముఖ సామాజిక వేత్త ,తాండ్ర గోపాల్ రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,ఎంపిపి ఎం.ప్రియాంక ,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలతో కలిసి సన్మానించారు.విద్యార్థుల కోసం రూ.1లక్షతో మంచినీటి శుద్ధ కేంద్రం ఏర్పాటు చేసిన గోపాల్ రెడ్డి సేవలను అభినందించారు. నందిగామ హైస్కూల్లో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిని అభినందిసూనత సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టార్ ఎవి ధీనిష్,రత్నయ్య గౌడ్,నాయకులు విక్రం శర్మ ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,వంకాయల రామక్రిష్ణా రెడ్డి,నారాయణ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ జాంగారి రాములు,ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలి



ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న రమేష్

**షాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :**

గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలని భజరంగ్‌దళ్ జిల్లా విభాగ్ కోక న్వీనర్ గూడెం రమేష్ తెలిపారు. మంగళవారం ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గోవును కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 1977 చట్టాన్ని తీసుకువచ్చి, రాజ్యాంగంతోని 48,51 నిబంధనలు కూడా గోరక్ష కొరకు ఏర్పాటు చేసినవన్నారు. ఈ చట్టాలు అమలు చేయవల్సిన వివిధ ప్రభుత ్వ శాఖల నిర్లక్ష్యం కారణం వలన వేలాది గోవులు కబేళాలకు తరలిస్తున్నారన్నారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీ చేయాలని పోలీస్ శాఖను విజ్ఞప్తి చేశాడు. భజరంగ్‌దళ కార్యకర్తలు కొన్ని చోట్ల గోవులను తీసుకుపోతున్న వాహనాలను ఆపితే మాపై కేసులు పెడుతున్నారని అన్నారు. గోవులను వధిస్తుంటే భవిష్యత్‌లో గోసంతతి అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున గోరక్ష చట్టాన్ని ఈప్రభుత్వం అమలు చేసి గోవధ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహ సంయోజక్ లికిత్ యాదవ్, నాయకులు సురేష్, లింగం తదితరులు ఉన్నారు.

## షాబాద్‌లో లబ్ధిదారుల ఆందోళన



జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

**షాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయంపై బీసీ కుల వృత్తులు, చేతివృత్తుల వారిలో ఆందోళన నెలకొంది. గడువులోగా దరఖాస్తు చేసుకోవడానికి ధ్రువపత్రాల కోసం షాబాద్‌లో నానా తంటాలు పడుతున్నారు. ఎలాగైన ఈపథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయా కులాలకు చెందిన వారు షాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోగా, అక్కడ సర్వర్ రాకపోవడంతో మంగళవారం ఉదయం నుంచి కూర్చుని ఉన్న వారు మధ్యాహ్నానికి జాతీయ రహదారిపైకి వచ్చి రాస్తారోకో చేశారు.వెంటనే ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్, ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తన సిబ్బందితో వచ్చి లబ్ధిదారులకు నచ్చ జెప్పి పక్కకు పంపించాడు.

## సిద్ధాంతాల ఆధారంగా నిలబడ్డ పార్టీ బిజెపి



సీనియర్ నాయకులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, జూన్ 20, (ప్రభాతవార్త) :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల ఆధారంగా నిలబడిన పార్టీ అని, పార్టీ నిర్మాణంలో సీనియర్ కార్యకర్తల కృషి మరువలేనిదని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాయలంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వపు బీజేపీ జన సంఘ్ నాయకులు కందూరు కృష్ణారెడ్డి, బెంది రాంరెడ్డి, బీజేపీ పూర్వ నాయకులు బండారి రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ... సీనియర్ల పనితీరును కొనియాడారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, కొప్పుల రవీందర్‌రెడినడ, మహేందర్‌రెడ్డి, దేపల్లి అశోక్‌గౌడ్, భూపాల్‌చారి, వెంకటేష్ గుప్త, నర్సింహగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కల్వ యాదగిరిర, లక్ష్మయ్యగౌడ్, దొడల లక్ష్మయ్య, నరేందర్‌రెడ్డి, కావలి యాదయ్య, సున్నల అంజయ్య, పటేల్ ప్రభులింగం, పటేల్ శ్రీశైలం, పసుల నర్సింహ్మాయాదవ్, సొప్పరి నర్సింహ్మా, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ

**యాచారం, జూన్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 130 మంది విద్యార్థులకు మంగళవారం బిజెపి మండల కార్యదర్శి గొరిగె హరికిషన్ నోట్ బుక్స్, స్టేషనరీని తన స్వంత డబ్బులతో అందజేశారు. ఈ సందర్భంగా హరికిషన్ మాట్లాడుతూ పాఠశాలకు నా నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గారెల వెంకటేష్, ఉపాధ్యాయులు మదన్, గొరిగె శ్రీనివాస్, ఆకుల సతీష్, బట్టు రాజశేఖర్, ఆకుల శివ, గొరిగె గణేష్ పాల్గొన్నారు.




విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న శంకర్‌పల్లి ఎంపిడివో వెంకయ్యగౌడ్



సైన్స్ ఫేర్‌ను చూస్తున్న ప్రిన్సిపాల్ రేణుక



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్,తదితరులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



పుర వీధుల్లో ర్యాలీగా వెలుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



కొత్తపల్లి గ్రామంలో గ్రంధాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.



విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి

**శంకర్‌పల్లి మండలంలో..**

**శంకర్‌పల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలలకు మంచి పేరు తేవాలని శంకర్‌పల్లి మండల అభివృద్ధి అధికారి (ఎంపిడివో) వెంకయ్యగౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహరాజ్‌పేట్ ప్రాథమిక పాఠశాల, శ్రీ రేసు సత్తిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటలకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎండి తాహెర్ అలీ, జీవన జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోసాద నర్సింహారెడ్డి, పాఠశాల చైర్మన్ బద్రి శ్రీకాంత్, గోదల్ల నర్సింలు, ఏపిఒ నాగభూషణం, ఉపాధ్యాయులు సరిత, సంగీత, బాల్‌రాజ్, అనసూయ, సుమతి, కృష్ణ, అశోక్, రాజేందర్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్ సులోచన, గ్రామస్తులు పాల్గొన్నారు.

**గోపులారం పాఠశాలలో..**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో భాగంగా మంగళవవారం విద్యాదినోత్సవాన్ని మండలంలోని గోపులారం మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. డప్పులతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు చేపట్టారు. ఈ సందర్భంగా గోపులారం వార్డు సభ్యుడు సంత సత్తయ్య విద్యార్థులకు విద్య, క్రీడా వస్తువులను అందజేయడాన్ని గోపులారం సర్పంచ్ పొడువు శ్రీనివాస్ అభినందించారు. అలాగే క్రీడల్లో పాల్గొన్న విజేతలకు ఎంపిటిసి తొండమల్లమ్మ, ఎస్ఎంసి చైర్మన్ చీర గొట్టయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు పంపిణీ చేశారు.

**షాబాద్ మండలంలో..**

**షాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** విద్యతోనే వికాసం, విద్యతోనే ఆత్మవిశ్వాసం లభిస్తుందని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని కక్కులూర్, షాబాద్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫేర్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జీవన్‌రెడ్డి, సర్పంచ్ మమత, ఎంపీటీసీ కరుణాకర్, ఎంపీడీవో అనురాధ,ఏఈ శ్రీదివ్య,ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో...**

**కందుకూరు, జూన్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా మంగళవారం మండల పరిదిలోని వివిద పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించగా రాచులూరు ప్రభుత్వం అసుపత్రిలో అశావర్కర్ల సన్మానం, కేసిఆర్ కిట్ల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ఎంపిపి మంద జ్యోతిపాండుతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇక ముందు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రాచులూరు పిహెచ్‌సిలో ఆశా వర్కర్‌లకు నూతన డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి తో పాటు అయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విధ్యార్థులు స్తాని సర్పంచ్‌లు ఎంపిటిసిలు ప్రజలు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి జూన్20,ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల,హైస్కూల్ మరియు బాలిక పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరపారు.విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఉచిత పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహెమాన్,పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్,వార్డు సభ్యుడు విజయ్ కుమార్,విష్ణువర్ధన్ యాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్,శేఖర్,నీలా, పిఈటీ పరమేష్,హాస్టల్ వార్డెన్ శ్రీలక్ష్మీ,భార్గవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,అంగన్‌వాడి టీచర్లు,పాల్గొన్నారు.

**మెదక్‌పల్లి గ్రామంలో :** మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం పాఠశాల అవరణంలో విద్యార్థులతో నృత్యాలను ఆలకించారు.విద్యార్థులకు ఉప సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో 4వేల రూపాయల విలువగల టై,బెల్టు ,పాఠశాల కమిటీ సభ్యులు దరువుల శంకర్ ఆధ్వర్యంలో 3వేల రూపాయల విలువగల పాఠశాలకు బీరువా అందజేశారు.అనంతరం ప్రభుత్వం అందజేసిన ఉచిత పుస్తకాలు,దుస్తులను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి,ఉప సర్పంచ్ నరేష్ రాజ్,విద్యా కమిటీ చైర్మన్ మార్చి పర్వతాలు,పాఠశాల కమిటీ సభ్యులు దరువుల శంకర్,రైతు కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్,వార్డు సభ్యులు యాదమ్మ,కిష్టమ్మ,వెంకటమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ రామ చంద్రయ్య,మార్చి మల్లయ్య,నరేష్,పాల్గొన్నారు.

**కొత్తూర్ మండలం,మున్సిపాలిటీలో..**

**కొత్తూర్, జూన్ 20, ప్రభాతవార్త :** మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యనందిస్తున్నామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్తూర్ మండలం మున్సిపాలిటీలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ యూపీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మన ఊరు-మనబడి కార్యక్రమం తిమ్మాపూర్ యూపీఎస్‌లో నిర్వహించారు. మరమ్మతులు చేసిన సుందరంగా తయారు చేసిన పాఠశాల అదనపు భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం పాఠశాల లోపలికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న విద్య గురించి వాకబు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కొత్తూర్ జడ్పీ హెచ్ఎస్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య, కొడిచెర్లలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, మండలంలోని మల్లాపూర్, గూడూరు, మక్తగూడ, ఇన్ముల్‌నర్వ, పెంజర్ల, సిద్దాపూర్ గ్రామాల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ దోలి రవీందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చంద్రకళ, బేగరి సత్తయ్య, కాట్న రాజు, అజయ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొందుర్గు మండలంలో...**

**కొందుర్గు, జూన్ 20, (ప్రభాతవార్త) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యా దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఉదయమే విద్యార్థులు మేలతళాలలు కొట్టుకుంటూ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పాడి మధ్యలో చిన్నారులు తెలంగాణ సంప్రదాయ పద్దతిలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా గ్రామస్థులు, ప్రయాణికులు ఎంతగానో ఆకట్టుకున్నారు. అలాగే అన్ని పాఠశాలలపై జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**పుల్లప్పగూడెం గ్రామంలో...**

విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తన వంతు సహాయంగా మండల పరిధిలోని పుల్లప్పగూడెం గ్రామానికి చెందిన అంచ రాములు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని చిన్నఎల్కిచర్ల, పుల్లప్పగూడెం గ్రామాల పాఠశాలల్లో అంచ రాములు విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, విద్యార్థులు రాములును శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పురుగుల కృష్ణయ్య, డీలర్ వెంకటయ్య, నాయకులు పరందాములుయాదవ్, నంది ఎల్లయ్య, మల్లేష్, రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, జూన్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ రా ష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా విద్యా దినోత్సవంలో భాగంగా నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని మంగళవారం ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చినో న్నళ్ల జంగమ్మ యాదయ్య, సర్పంచ్ ఎండి హబీబుద్దీన్, ఉపసర్పంచ్ కావాలి జగన్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుమతమ్మ లోహిత్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, కాలె రమేష్, వరికుప్పల సత్తయ్య, కోఆప్షన్ సభ్యులు, అభివృద్ధిదాత చిక్కుడు గుండాలు, గ్రామ పెద్దలు, యువకులు, యువజన సంఘాల నాయకులు, యాచారం మండల గ్రంథాలయ సిబ్బంది సత్తయ్య, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఫరూఖ్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, జూన్ 20, (ప్రభాతవార్త) :** గడిచిన 9 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా మారిపోయిందని, కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బానుచంద్ర, గ్రామ సర్పంచి హీనాశంకర్‌ల ఆధ్వర్యంలో విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఎంఈఓ శంకర్‌రాథోడ్, సీనియర్ నాయకుడు బక్కన్న, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, వైస్ ఎంపీపీ మౌనిక, యూనియన్ బ్యాంక్ మేనేజర్ క్రిష్ణయ్య, చక్కటి ప్రభు, ప్రగతి ప్రతినిధి సహదేవ్, వార్డు సభ్యులు లావణ్య, సులత, మాధవి, లింగంగౌడ్, మల్లయ్య, పెంటయ్య, బీఆర్ఎస్ నాయకులు జంగయ్య,మల్లేష్, ప్రభాకర్‌యాదవ్,హరి ఉపాధ్యాయులుశివకుమార్, ఇందిర, పాల్గొన్నారు.



మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆవరణలో మొక్కలు నాటుతున్న సిఐ లక్ష్మీరెడ్డి, తదితరులు

**కడ్తాల్ మండలంలో..**

**కడ్తాల్,జూన్ 20 ప్రభాతవార్త :** 2014 జూన్ రెండోతేదీన ఆవిర్భవించిన మన తెలంగాణ రాష్ట్రం తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 2 నుండి అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తర్వాత తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని స్వరాష్ట్రంలో విద్య,వైద్యంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూం లోని ప్రజా ప్రతినిధులతో అధికారులతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగువీరయ్య, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్, సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, ప్రభ, ఎంపిటిసి సభ్యులు లచ్చిరాంనాయక్,ఎంపిడిఓ రామకృష్ణ, ఇంఛార్జి తహసిల్దార్ వినోద్‌కుమార్, ఎంఈఓ సర్దార్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, విజయ, ఎస్ఓ అనిత, డిఈ తిరుపతిరెడ్డి, ఏఈ పరమేష్, పిఇటి చంద్రమోహన్, ఉపాధ్యాయులు, శ్రీనివాస్‌చారి, మల్లయ్యగౌడ్,సిఐ ఉపేందర్, ఎస్సై హరిశంకర్‌గౌడ్ ఉపాధ్యాయ బృందం విద్యా కమిటి సభ్యులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో..**

**మొయినాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణ తయారు చేసేందుకు బడి పిల్లలకు పోషక విలువలు ఉన్నటువంటి ఆహార పదార్థాలను తప్పకుండా అందించాలని మొయినాబాద్ సిఐ లక్ష్మీరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మొయినాబాద్ పోలీసులు విద్యార్థులకు పోషక విలువలు కలిగిన భోజనాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచి పోషక విలువలు కలిగిన రాగులు, కొర్రలు, సజ్జలు, పప్పుదినుసులు, మంచి ప్రోటీన్ ఉన్న భోజనం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే వారికి ఆటపాటల గురించి అవగాహన కల్పిస్తూ స్పోర్ట్స్ కిట్‌లను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు ప్రతి రోజు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అన్నారు. అప్పుడే శారీరక ధారుఢ్యం, మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఆరోగ్యం సహకరించకపోతే మనిషి ఏదీ సాధించలేదని అన్నారు. అంతేకాకుండా పిల్లల ఎదుట తల్లిదండ్రులు మత్తు పానీయాలు సేవించి దానికి బానిస కాకూదని అన్నారు. అనంతరం సిఐ లక్ష్మీరెడ్డి, ఎస్ఐ ప్రణతిలు కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రణయ్‌తేజ్‌రెడ్డి, ఎస్ఐ శిరీష, సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్, ఎంపిటి, గ్రామ సర్పంచ్, పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## సంబురాలు జరుపుకున్న కందుకూరు బిఆర్ఎస్ శ్రేణులు

**కందుకూరు, జూన్ 20, ప్రభాతవార్త:** సిఎం కేసిఆర్ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి ప్రకటించిన వరాల జల్లులకు కృతజ్ఞతగా మండలంలో బిఆర్ఎస్ శ్రేణులు ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రం చౌరస్తాలో జెడ్పిటిసి ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషకం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా సోమవారం మహేశ్వరం నియోజకవర్గం పరిదిలో జరిగిన హరితోత్సవంలో పాల్గొన్న సియం కేసిఆర్ మహేశ్వరం నియోజవర్గం అభివృద్ధికి వరాల జల్లు కురిపించారు. నియోజకవర్గం పరిదిలో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు, కందుకూరు కేంద్రం వరకు మెట్రొరైలు ఏర్పాటు, పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు అమలు, నియోజకవర్గం పరిదిలో ని గ్రామపంచాయతీ లకు, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిదులు మంజూరు చేస్తున్నట్లు సిఎం కేసిఆర్ పలు వరాలు ప్రకటించారు. సిఎం కేసిఆర్ ప్రకటించిన వరాల వలన రోబోయే రోజులలో ఈ ప్రాంతం ప్రగతి పథాన దూసుకు పోతుందని జెడ్పిటిసి జంగారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. సిఎం ప్రకటించిన వరాల రాష్ట్ర రాజదానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతం నిరాదరనకు గురైందని మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో ముఖ్య మంత్రి కేసిఆర్ సహకారం వలన ఈ ప్రాంతం ప్రగతి బాట పట్టిందని హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా సిటి ఈ ప్రాంతానికి తలమానికం కానున్నదన్నారు. రాబోయే రోజులలో ఈ ప్రాంత ముఖ చిత్రం మారనున్నదన్నారు. కేసిఆర్ పాలనలో జరుగుతున్న ప్రగతికి కృతజ్ఞతగా ఈ ప్రభుత్వానికి ఈ ప్రాంతం ప్రజలు అండగా నిలవాలని కోరారు. మంత్రి సబితారెడ్డికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ మండల ఎంపిటిసిల ఫోరాం అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, అయా గ్రామాల సర్పంచ్‌లు నాయకులు దీక్షిత్‌రెడ్డి కార్తీక్, ప్రశాంత్‌చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**యాచారం, జూన్ 20 ప్రభాతవార్త :** మూడు నెలకొకకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించగా స్వల్ప సంఖ్యలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరు కావడం గమనార్హం. మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరగగా అంశాల వారీగా పలువురు సభ్యులు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎంపిటిసి కుర్ర జ్యోతి అరవింద్ నాయక్ మండలంలో వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నేలపై కూర్చుని ఆందోళన వ్యక్తం చేశారు. ఈదురుగాలులు, అకాల వర్షాలకు గ్రామం మొత్తం అతలాకుతలమైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం భాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిపి కొప్పు సుకన్య భాషా విషయంపై స్పందిస్తూ సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వగా ఎంపిటిసి శాంతించారు. ట్రాన్స్‌కో ఏఈ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు్న్నారని ఎంపిటిసి శారదా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక అయినటువంటి సర్వసభ్య సమావేశం మూడు గంటల్లోనే ముగిసింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపడం లేదని పలువురు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎంపిపి కొప్పు సుకన్య భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, తహాసీల్దా ్ద్ర్ సుచరిత, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్‌లు కంబాలపల్లి ఉదయశ్రీ, ఎండి హబీబుద్దీన్, బందె రాజశేఖర్‌రెడ్డి, అరుణమ్మ, పాండురంగారెడ్డి, రజిత రాజునాయక్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**యాచారం, జూన్ 20 ప్రభాతవార్త :** నేడు యాచారం మండల కేంద్రంలోని డిఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వైస్ ఎంపిపి కొడవటికంటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రానికి సామాగ్రి అందజేత



**యాచారం, జూన్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-3కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందివనపర్తి శాఖ వారి సౌజన్యంతో సిఎస్ఆర్ యాక్టివిటా కింద రూ. 1.10 లక్షల వ్యయంతో సెంటర్‌కు పెయింటింగ్, టివి, ట్యాబ్, వాటర్ డిస్పెన్సర్, చిన్నారులు ఆడుకోవడానికి ఆట వస్తువులను అంగన్‌వాడీ సెంటర్ నిర్వాహకులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ సునీత, క్యాషియర్ సతీష్, క్లర్కు లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు అండాలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కార్మికుడు మృతి

**నందిగామ జూన్20,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామ అయ్యప్పదేవాలయం పరిసర ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 17వ తేదిన డిజన్ ప్లేట్స్‌ను వేరు చేసే క్రమంలో ప్రమాదవశాత్తు గాయాలపాలై ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాబుల్ మండల్ (56) మంగళవారం ఉదయం మృతి చెందినట్లు నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య తెలిపారు.మృతుని తమ్ముని కుమారుడు భాస్కర్ మండల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.ఫైబర్ షీట్స్ లేపే క్రమంలో ప్రమాదవశాత్తు క్రింద ఫ్లోర్‌పై పడడంతో తలకు బలమైన గాయాలైనట్లు,ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని బాదితుడు భాస్కర్ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

